నేటి దినపత్రిక
# సూర్య
అన్నమయ్య
www.suryaa.com
మంగళవారం | 15 జులై 2025
పేజీలు 8







## ఇంఛార్జి మంత్రి పర్యటనకు హాజరైన శ్రీరామ్ చినబాబు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలో సోమవారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి, ఆర్ అండ్ బి శాఖమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టిడిపి తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జీ జయచంద్ర రెడ్డి,పరిశీలకులు మల్లికార్జున నాయుడుతో కలిసి పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు.ఆయన వెంట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ టీడీపీ నాయకులు మార్పురి వరుణ్,మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్,తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి,పూసా మోహన్ రెడ్డి,బైగారి శశి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మిగతా 2లో







## మంచి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

-ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం -తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన

-ఊటుకూరులో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం,,,

-చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన రాష్ట్రానికి చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీ చంగల్ రాయుడు,నామా హరినాథ్,కె.స్ నరసింహ, మలిశెట్టి సుబ్బ రాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన డోర్ టు డోర్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13,000 రూపాయలు దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున రాష్ట్రంలో మిగతా 2లో



## అభివృద్ధి దిశగా తంబలపల్లి నియోజకవర్గం

-భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

-సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.

-తంబళ్లపల్లె నియోజకవర్గంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

2 లో



## ప్రమాదంలో కూలీలు మరణించడం బాధాకరం

-క్షతగాత్రులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది : ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

-బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని జిల్లా యంత్రాంగం అందిస్తుంది : కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాజంపేట,మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు పై లారీ బోల్తా ఘటనలో క్షతగాత్రులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువుపై లారీబోల్తా ఘటనలో క్షతగాత్రులైన వారిని అన్నమయ్య జిల్లా మిగతా 2లో





# ఇంఛార్జి మంత్రి పర్యటనకు హాజరైన శ్రీరామ్ చినబాబు

**(మొదటి పేజీ తరువాయి)** మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ జిల్లా టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజులు అన్నమయ్య జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.ముఖ్యంగా మదనపల్లి,తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తిసహకారం అందిస్తున్నారని తెలియజేశారు.ఈ నియోజకవర్గాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తుండడం హర్షణీయమన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ బాబులు సైతం అన్నమయ్య జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.ఇన్చార్జి మంత్రి పర్యటన దిగ్విజయంగా ముగిసిందని,మున్ముందు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచి చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం,,,

**(మొదటి పేజీ తరువాయి)**కోట్ల బడ్జెట్ కేటాయించిందని, అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులకు, నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తల సేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10,000 రూపాయలు, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కాబోతుందని,అన్నా క్యాంటీన్లో పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు.ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,రాజంపేట మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,దొంతం శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ కొల్లి రెడ్డయ్య గీతాంజలి రమణ, ఊటుకూరు నీటి సంఘం చైర్మన్ హరినాథ్,ఊటుకూరు చెంగల్ రాయుడు,సుబ్రహ్మణ్యం రాజు, మలిశెట్టి సుబ్బరాయుడు, కొండయ్య రాజు,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ,కె.స నరసింహ, కళాధర్,ఉద్దండపు సుధాకర్, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పరశురాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో కూలీలు మరణించడం బాధాకరం

**(మొదటి పేజీ తరువాయి)**ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు సోమవారం ఉదయం రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో పరామర్శిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు మరియు జిల్లా కలెక్టర్ లు గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్ కు ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం, మీడియాతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రితో మాట్లాడానని, ఆయన సూచనల మేరకు బాధితులను పరామర్శించడం జరిగిందన్నారు. నిన్న రాత్రి లారీ బోల్తా పడి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. బాధితులు అందరూ రోజూవారీ కూలీ పనుల చేసుకునే వారిని విధి లేని పరిస్థితిల్లో ఆ లారీపై







ప్రయాణించడం వల్ల జరిగిన ఈ దుర్ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ప్రమాదంలో 5 గురు మహిళలు, 4 గురు మగవారు చని పోయారని, మరో 5 మందికి గాయాలయ్యాయి అన్నారు. ఇక్కడ స్థానికంగా 4 గురు అడ్మిట్ కాగా, 4 గురిని కడప రిమ్స్ కు రిఫర్ చేయడం, ఒకరిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు. ఇటువంటి ప్రమాదకర ప్రయాణాలు మంచిది కాదని, ప్రభుత్వాలు చెబుతున్నా.. వారి బతుకు తెరువు కోసం.. ప్రయాణం చేశారన్నారు. చనిపోయిన వాళ్లంతా దాదాపుగా ఒకే కుటుంబానికి చెందిన దగ్గర బంధువులునే విషయం.. మనస్సును మరింత కలచి వేసిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దురదృష్టకర సంఘ టనలు చోటు చేసుకోకూడదనే కోరుకుం టున్నామన్నారు. ఈ కుటుంబాలను ఏ విధంగా ఆదుకోవాలనే విషయం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి, నిర్ణయం తీసుకుంటామని, ఈ ప్రమాద ఘటనపై ఇప్పటికే నివేదికలు అధికారుల నుంచి తీసుకోవడం, ప్రభుత్వానికి పంపడం జరిగిం దన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని



విధాల ఆదుకుంటుందన్నారు. ముఖ్య మంత్రి, ప్రభుత్వం తరపున ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. అక్కడ వర్షం పడటం.. అదే సమయంలో ముందున్న వాహనాన్ని లారీ ఓవర్‌టేక్ చేసే క్రమంలో, పక్కకు జారీ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రాథమిక నివేదిక అందిందని పేర్కొన్నారు. ప్రమాద స్థలంలో సూచికలు, సైన్ బోర్డులు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటే, ఆర్ %డ% బీ శాఖ తరపున ఆయా చర్యలు ఖచ్చితంగా చేపడుతామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆర్ అండ్ బి శాఖ వారికి తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం రాత్రి మామిడికాయల లోడుతో పాటు 21 మంది కూలీలు ప్రయాణిస్తున్న లారీ దురదృష్టవశాత్తు బోల్తా పడిందని ఈ ఘటనలో 9 మంది మరణించారని పేర్కొన్నారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు మరియు చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఈ మేరకు సంబంధిత శాఖలవారికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రవాణా, రహదారులు మరియు భవనాల శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు.




# అభివృద్ధి దిశగా తంబలపల్లి నియోజకవర్గం



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు,నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట, బి.కొత్తకోట, ములకలచెరువు మండలాల్లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..ఈ కార్యక్రమంలో భాగంగా నేడు తంబళ్లపల్లె నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రికి ఘనస్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజలు, స్థానిక కూటమి నేతలు, కార్యకర్తలు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి, ఆర్థిక ఇబ్బందులున్నా... సూపర్ సిక్స్ లో భాగంగా అన్ని పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రజలకు తెలియజేశారు. మనకూటమి ప్రభుత్వం వచ్చాక ఉచిత సిలిండర్లు ఇవ్వడం జరిగిందని, అదే విధంగా ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారి అందరికీ తల్లికి వందనం వర్తిస్తుందని తెలిపారు. గ్రామంలో ఏ ఇంటికి వెళ్ళినా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో అభివృద్ధి, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే అది ఒక్క మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి గారికే సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వంలో వెళ్ళిపోయిన పరిశ్రమలు మన ప్రభుత్వం వచ్చాక కోట్ల రూపాయలతో నిధులు పెట్టుబడి పెట్టేందుకు ముందు కొస్తున్నాయన్నారు. దేశ విదేశాల నుండి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గతంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతల మయంగా ఉండేవని కానీ మన ప్రభుత్వం వచ్చాక రోడ్ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. భారత దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానిని నిర్మించడం జరుగుతుందన్నారు.ఈ జిల్లా పర్యటంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేశారు.కడప క్రాస్ పంచాయతీ ఒంటిల్లు తూర్పు హరిజనవాడ వద్ద ఆర్డీఎస్ రూ.30 లక్షల నిధులతో నిర్మించిన ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభోత్సవం.ముదివేడు కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి 255.50 లక్షల నిధులతో పాఠశాల భవన నిర్మాణం శంకుస్థాపన పనులను ప్రారంభించారు. దాదంవారిపల్లి పంచాయతీలో రూ.10 లక్షల ఎస్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవం,గొల్లపల్లెలో రూ.21 లక్షల నిధులతో నిర్మించిన నాలుగు సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.అంగళ్లు పంచా యతీలో ఎన్ఆర్ఈజీఎస్, రూ.80 లక్షల పం చాయతీ నిధులతో నిర్మించిన సచివాల యం, రైతుసేవా కేంద్రం, ప్రారంభోత్సవం. బురకాయలకోట నందు ఫైర్ స్టేషన్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పర్యటనలు ఎన్విరాన్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జిల్లా అధికారులు, నియోజకవర్గ నాయకులు, స్థానిక కూటమి నేతలు కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్ పోయినది

మార్గాని జ్యోతి W/O.మార్గాని గిరిబాబు D.NO.3/6, యల్లంపల్లి, మట్లి గ్రామం, వీరబల్లి మండలం. అన్నమయ్య జిల్లా, A.P. నా ఇండియన్ ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం: K7659056ని పోగొట్టు కున్నాను. రాయచోటి బస్టాండ్ లో యల్లంపల్లి కు పోవుటకు బస్టాండ్‌లో ఉండగా పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ కింది నెంబర్‌కు **7672092303** తెలియ జేయగలరని కోరుచున్నాను.

## హైకోర్టు తీర్పు మేరకు సర్టిఫికెట్లు కలిగిన వారికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలి

### - అప్నా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏ.వి సుబ్బారెడ్డి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ వంశీ కేసులో హైకోర్టులో అనుకూలంగా తీర్పునివ్వడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్ అసోసియేషన్ స్వాగతిస్తోందని ఏపి ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్ అసోసియేషన్ అప్నా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ గత నెలన్నర రోజులుగా ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్లకు మద్దతుగా అప్నా మాట్లాడిన అంశాలను హైకోర్టు తమ తీర్పులో వ్యాఖ్యానించిందని గుర్తుచేశారు.గత నెల రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ చేస్తున్న ఉద్యమానికి,అప్నా అన్నిరకాలుగా మద్దతుగా నిలిచిందని గుర్తుచేశారు.మెడికల్ కాలేజీ కాంపెన్సేటరీ సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత ఆ సర్టిఫికెట్లు సరైనది కాదనే అనుమానం వ్యక్తం చేస్తూ వారికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ నిరాకరించే హక్కు ఏపీఎంసీకి లేదన్నారు.కోర్టు తీర్పు తర్వాతైన అర్హులైన అందరికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని అప్నా డిమాండ్ చేస్తుందన్నారు.డాక్టర్లకు సంబంధించిన ఏ సమస్యలున్నా అప్నా ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు.ఏపీ మెడికల్ కౌన్సిల్ కాలయాపన చేయకుండా హైకోర్టు ఆదేశాల మేరకు కాంపెంజేటరీ సర్టిఫికెట్లు కలిగిన ప్రతి ఒక్కరికి ఒక సంవత్సరం ఇంటర్న్షిప్ ఆధారంగా పెర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పి.జి.ఆర్.ఎస్.లో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు



**నందలూరు మేజర్ న్యూస్:**నందలూరు మండలం లోని తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం తహసిల్దార్ అమరేశ్వరి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు పి. జి. ఆర్. ఎస్. కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలం లోని సమస్యలపై వచ్చే ప్రజలకు ఒకచోట పరిష్కారం దొరికేలా ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. నందలూరు మండల పంచాయతీ లోని ఈదరపల్లి చెందిన వనం వెంకటమ్మ (70) అనే వ్యక్తి తన భూమిని వారి బంధువులు తన భూమి 1.19 సెంట్ల ఆన్లైన్ చేయిస్తానని సంతలు పెట్టుకొని తనపేరు మీద ఆన్లైన్ చేసుకున్నాడని ఆమె తహసిల్దార్ కు అర్జీ ఇచ్చింది. అదే విషయం ఎలా ఆన్లైన్ చేసుకుంటావు అని ఆమె అతనిని అడగగా అతని తమ్ముడు ఆమె పై దాడి చేశాడని , అతనికి రాజకీయ పలుకు బడి ఉండడం తో నేను ఏమి చేయలేక పోయానని, ప్రస్తుతం మీరైన న్యాయం చేయాలని ఆ అర్జీ లో పేర్కొన్నది. తహసిల్దార్ అర్జీదారును సమస్య విన్న తర్వాత తప్పకుండా పరిష్కారం కోసం మా సిబ్బందితో ఆ స్థలం పరిశీలించి తగిన చర్యలు పాల్పడి ఉంటే మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ డిప్యూటీ తహసిల్దార్ మోహన్ కృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్, పశు సంవర్ధక శాఖ అధికారుల, వ్యయసాయ అధికారి, ఐ సి డి ఎస్ అధికారి, మండల సర్వేయర్, వీఆర్వో లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి టిడిపి నాయకుల ఆర్థికసాయం

### - మృతి చెందిన వ్యక్తి కుమారుడికి నగదు అందజేత

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో పొన్నిటిపాళ్యం పంచాయతీకి చెందిన ఎం.గణేష్ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులు జెసిబి వేణు,సద్దల చెంద్రాయుడు,పోలిశెట్టి వెంకటరమణలు బాధితుడి కుటుంబానికి అండగా నిలిచారు.మృతి చెందిన ఎం.గణేష్ అంత్యక్రియలకుగాను ఆయన కుమారుడికి సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహాయ,సహకారాలతో పంచాయతీని అభివృద్ధి చేయడమే కాకుండా,ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటామని తెలిపారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ నిరంతరం పంచాయతీ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా మృతి చెందిన ఎం.గణేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జెసిబి వేణు,చెంద్రాయుడు,పోలిశెట్టి వెంకట్రమణలను ప్రశంసించారు.



## మృతులకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి, పది లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి! : సిపిఎం డిమాండ్



**రాజంపేట, మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం, రెడ్డిపల్లి చెరువు కట్ట వద్ద మామిడికాయ లారీ ఆదివారం రాత్రి ,అదుపుతప్పి కట్టకింద బోల్తా పడటం 9 మంది వలస కూలీలు అక్కడక్కడ మృతి చెందడం బాధాకరమని, ప్రభుత్వం వారికి మృతులకు 25 లక్షలు, గాయపడిన వారికి, 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, సిహెచ్ చంద్రశేఖర్, చిట్వేల్ రవికుమార్,లు డిమాండ్ చేశారు. గాయపడిన వారిని, రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం పరామర్శించారు. అదే సందర్భంలో, జిల్లా ఇన్చార్జ్ మంత్రి రోడ్లు భవనాల శాఖ మంత్రి,బీసీ జనార్ధన్ రెడ్డి, హాస్పిటల్ బాధితులను పరామర్శించడానికి వచ్చిన సందర్భంగా, సిపిఎం నేతలు, ఆయనతో మాట్లాడుతూ, చెరువు కట్ట పైన, ప్రొటెక్షన్ వాల్, రోడ్లకు గుంతల వలనే, అదుపుతప్పి కూలీల మృతి చెందారన్నారు. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని. మృతులకు తక్షణం 25 లక్షల, గాయపడిన వారికి,10 లక్షలు, ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించాలంటే డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముఖ్యమంత్రిదృష్టికి తీసుకెళ్తానని, ప్రమాదానికి కారణాలు తెలుసుకుంటానని తెలిపారు .మెరుగైన వైద్యం తిరుపతిలో అందించాలని కోరారు, మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ఏడాది అయినా, కడప టు రేణిగుంట, రోడ్లు గుంతలు మై మందని, ఆయన దృష్టికి తేవడం జరిగింది. టెండర్లు వేసుకున్నారని, త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. సంఘటనలు జరిగినప్పుడు మాత్రం, ప్రకటన చేస్తున్నారని తర్వాత పట్టించుకోలేదని నిలదీశారు. అదేవిధంగా అదేవిధంగా, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు, మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. వలస కూలీల నివారణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. మృతులు, క్షతగాత్రులు,సెట్టిగుంట ,కాలాస్త్రి, వెంకటగిరి, ప్రాంతాలకు చెందినవారు, మామిడికాయ సీజన్లో పనులకు వలస వచ్చారన్నారు. ప్రభుత్వం ఇంతవరకు ఎక్స్ గ్రేషియా ప్రకటించకపోవడం శోచనీయమని విమర్శించారు.

## వెలుగు చిన్నారుల సమక్షంలో షేక్ షాజీదా పుట్టినరోజు వేడుకలు

### - చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు పెద్దమండ్యం మండలం,కలిచెర్లకు చెందిన అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ వైస్‌చైర్మన్ షేక్ రషీదా మనువరాలు షేక్ అబ్దుల్ ఆజాద్ మరియు షాహీర భానుల కుమార్తె షేక్ షాజీదా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.షేక్ రషీదా,షేక్ అబ్దుల్ ఆజాద్,షాహీర భానులు వెలుగు సంస్థకు విచ్చేసి వృద్ధులను మరియు పిల్లలను ప్రేమతో పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగుల యొక్క విద్యా బోధనల గురించి తెలుసుకొని ఇంతమంది ఆలనా,పాలన చూస్తున్న వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా షేక్ రషీదా మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నారులు, వృద్ధుల సమక్షంలో నా మనవరాలి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఇందులో భాగంగా షేక్ షాజీదా చేతుల మీదుగా దివ్యాంగులు మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ వెలుగు సిబ్బంది,వృద్ధులు,పిల్లలు పాల్గొన్నారు.




## విజ్ఞాన విహార యాత్రలో మాధవరం విద్యార్థులు






**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలం,మాధవరం -1 పంచాయతీ,పార్వతీపురం గ్రామం లోని ఎస్.పి.బి.వి.డి.సభ ఎలిమెంటరీ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు దాదాపు 80 మంది, 12.7.2025 వతేది రెండవ శనివారం సెలవు సందర్భంగా హెడమాస్టర్ ఎం.డి.మధుసూదన,డ్రాయింగ్ టీచర్ యు.పి.రాయుడు మరియు ఇతర ఉపాధ్యయులు,విజ్ఞాన విహార యాత్రలు కు గాను,తిరుపతి లోని,ప్రముఖ పుణ్యక్షేత్ర దేవాలయాలు,సైన్స్ సెంటర్,ఎస్.వి.జంతుప్రదర్శనశాల,చంద్రగిరి కోట,మొదలగు ప్రదేశాలు విద్యార్థులు ఎంతో ఉత్సహం గా చూసి సంతోషం ను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళులు అర్పించి,క్షతగాత్రులను పరామర్శించిన యల్లటూరు శ్రీనివాస రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలం,తాళ్లపాక నుండి మామిడికాయల లోడుతో కోడూరుకు బయలుదేరిన లారీపుల్లంపేట మండలం రెడ్డిపల్లి చేరువుకట్టపై వెళుతున్న లారీ బోల్తా పడడంతో లారీలో ప్రయాణిస్తున్న 18 మందిలో 5 మంది మహిళలు 4 మంది పురుషులు మృతి చెందారు. రాజంపేట ప్రభుత్వఆసుపత్రిలోమృతదేహాలకునివాళులు అర్పించి ,వారి కుటుంబ సభ్యులకుప్రగాడసానుభూతితెలిపారు.క్షతగాత్రులను108 వాహనంలో రాజంపేటప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా. జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు క్షతగాత్రులను పరామర్శించి , వారికి మెరుగైన వైద్యం అందించాలనిచిన్నపిల్లలు,మహిళలుఉన్నారనివైద్యులకు సూచించారు. పని చేస్తే కాని కడుపునిండని కూలీలకు ప్రమాదం జరగడం కిలిచి వేసిందని బాధను యల్లటూరు శ్రీనివాసరాజు వ్యక్తం చేశారు.





## చెన్నకేశవ స్వామి సిద్దేశ్వర స్వామి వసంతోత్సవ కార్యక్రమం



**రాజంపేట,మేజర్ న్యూస్ :** తాళ్లపాకలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు చెన్నకేశవ స్వామి సిద్దేశ్వర స్వామి వార్ల వసంతోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు ఆడిటర్ పంత్ పట్టుపోగుల ఆదినారాయణ స్థానిక గ్రామస్థులతో కలిసి వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు . స్థానిక భక్తులు స్వామివార్లకు టెంకాయలు హారతులు మాడవీధుల్లో ఇచ్చినారు వసంతపు నీళ్లు ఒకరికొకరు చల్లుకున్నారు.

# బీటీ కళాశాల పూర్వవైభవానికి అందరూ కలసి రావాలి

– పూర్వవిద్యార్థులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన మదనపల్లె బీటీ కళాశాల పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్లు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు.ఇందుకోసం మదనపల్లె బిటి కళాశాల పూర్వ విద్యార్థులతోపాటు మదనపల్లె పుర ప్రజలు కలసి రావాలని పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక బీటీ కళాశాలలో పూర్వ విద్యార్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె బిటి కళాశాలకు 150 ఏళ్ల ఘన చరిత్ర ఉందన్నారు.ఇక్కడ చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఎన్నో ఉన్నత పదవులు అలంకరించారని,వారిలో ముఖ్య మంత్రి,మంత్రులు,రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, విదేశాల్లో స్థిరపడిన వారు ఉన్నారన్నారు.ఇలా ఎన్నో ఆణిముత్యాలు కళాశాల నుంచి వచ్చాయన్నారు.మనదేశ జాతీయగీతం జనగణమన ఇక్కడే పుట్టిందని,విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ మన బీటి కళాశాలలోనే జాతీయగీతాన్ని రచించి ఆలపించి దేశానికి అంకితం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.అయితే ప్రస్తుతం బీటి కళాశాల పరిస్థితి దయనీయంగా మారిందని,ఇందుకు అనేకకారణాలుఉన్నాయన్నారు.వాటన్నింటిని అధిగమించి బిటి కళాశాలకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరుతమసహాయ,సహకారాలుఅందించాలని కోరారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కళాశాల విద్య కొరకు బీటీ కళాశాలలో చేరేలా వారికి ప్రోత్సహించాలన్నారు. ఇందు కుగాను కళాశాలలో అన్నివసతులతో కూడిన విద్యను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పునీత్,ఉత్తన్న,ఆకుల కిరణ్ కుమార్,శ్రీచందు తదితరులు మాట్లాడుతూకళాశాలలో సర్టిఫైడ్ అధ్యాపకులు లేకపోవడం, అన్ని రకాల కోర్సులు కుదించి వేయడం, తరగతులు సక్రమంగా జరగకపోవడం వల్ల అడ్మిషన్లు కొరవడ్డాయన్నారు.ముఖ్యంగాఇక్కడచదువుకున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిపోవడం తో తల్లిదండ్రులు తమ బిడ్డలను ఇక్కడ చేర్పించేందుకు వెనకడుగు వేస్తు న్నారని, ముందుగా వీటన్నంటిని అధిగమించాలని తెలి పారు. ముఖ్యంగా రాజకీయ నాయకుల జోక్యం తగ్గిం చాలని, ధర్నాలు,రాస్తారోకోలు లాంటివి లేకుండా ఉన్నత విద్యా ప్రమాణాలపైదృష్టిసారించిఅన్నికోర్సులను ఇక్కడే ఏర్పాటు చేయాలని సూచించారు.వీటన్నింటిపై ఎమ్మెల్యే స్పందిస్తూ కళాశాలలోఇకనుంచి అన్ని కోర్సులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని,కళాశాల అభ్యున్నతికి చైర్మన్ కమిటీ ఏర్పాటు చేసి తగిన సలహాలు,సూచనల ఆధారంగా కళాశాలనుముందుకునడిపించిపూర్వవైభవం తీసుకురావడానికి కృషిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కరస్పాండెంట్ వైఎస్ మునిరత్నం,విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,వివిధ ప్రజా సంఘాల నాయకులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# తాళ్లపాక చెరువులో బయటపడిన వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శివలింగం

**శివలింగానికి అభిషేకాలు పూజలు నిర్వహించిన పోతు గుంట, తాళ్లపాక గ్రామస్తులు**



**రాజంపేట, మేజర్ న్యూస్ :** కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామిని 32 వేల కీర్తనలతో ఆరాధించిన పద కవితా పితామహుడు అన్నమాచార్యుల జన్మస్థలి తాళ్లపాక గ్రామంలోని మొదటి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వెయ్యేళ్ల చరిత్ర కలిగిన సుమారు ఐదు అడుగుల ఎత్తు కలిగిన శివలింగం బయటపడింది. అదేవిధంగా పురాతనమైన ఒక రోలు వెలుగు చూసింది. దీంతో తాళ్లపాక గ్రామస్తులు తోపాటు రాజంపేట చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తాళ్లపాక చెరువు వద్దకు తరలివచ్చి చరిత్ర కలిగిన శివలింగానికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈనెల 7వ తేదీన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, తాళ్లపాక గ్రామ మాజీ సర్పంచ్ ఉద్దండం బ్రహ్మయ్య కుమారుడు ఉద్దండం సుబ్రహ్మణ్యంలు టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తో టీటీడీ ఈవో శ్యామల రావును కలిసి తాళ్లపాక ముఖ ద్వారం నుంచి తాళ్లపాక వరకు రహదారిని విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి రహదారి కిరువైపులా పేరెన్నిక కలిగిన కవుల విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు, చెరువును సుందరీకరణ చేసి అందులో అన్నమయ్య పద కవితలు రాస్తున్నట్లుగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని వినతి పత్రాన్ని అందజేసి విన్నవించారు. స్పందించిన ఈవో శ్యామలరావు వెంటనే టీటీడీ ఇంజనీరింగ్ అధికారులను తాళ్లపాక గ్రామానికి పంపించి రహదారి,చెరువు అభివృద్ధి పనులకు ఎస్టిమేట్లు తయారుచేసితమకు వెంటనే అందించాలని ఆదేశించారు. దీంతో తాళ్లపాక రహదారి విస్తరణ పనులకు ఇరిగేషన్ ఎస్ ఈ ఆదేశాల మేరకు జేఈ మధుసూదన్ ప్రత్యేక సర్వే చేపట్టారు.చెరువు అభివృద్ధి పనులను టీటీడీ ఇంజనీరింగ్ అధికారులుతాళ్లపాకగ్రామస్తుడైనజవ్వాజి మోహనరావుకు అప్పగించడంతో మోహనరావు వెంటనే రెండు జెసిబిలతో చెరువు లోని కంప చెట్లను తొలగిం చేందుకు పనులను ప్రారంభించారు. పనులుజరుగుతున్న సమయంలో చరిత్ర కలిగిన శివలింగం వెలుగు చూసింది. దీంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు,తాళ్లపాక మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య తనయుడు ఉద్దండం సుబ్రహ్మణ్యం లతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శివలింగాన్ని చూసేందుకు తాళ్లపాకకు తరలి వచ్చి సోమవారం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్నాయుడు, ఉద్దండం సుబ్రమణ్యములు మీడియాతో మాట్లాడుతూ చెరువులో బయటపడిన చారిత్రాత్మక శివలింగానికి నిత్య పూజలు అందించేందుకు టీటీడీ అధికారులు సత్వరమే చర్యలుచేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇన్ని రోజులుగా ఈ శివలింగం పూజలకు నోచుకోకపోవడంతో తాళ్లపాక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా ఉందని తెలిపారు. తాళ్లపాకలోని పాటిగడ్డలో పురావస్తు శాఖ వారు చేపట్టిన త్రవ్వకాలలో కొన్ని మట్టి ఇటుకలు, మట్టి కాగులు అందులో కొన్ని నాణేలు బయటపడడంతో తాళ్లపాక గ్రామాన్ని 1991లో అన్నమయ్య ఆరాధ్య దైవమైన సిద్దేశ్వర, చెన్నకేశవ, సుదర్శన చక్ర ఆలయాలను టిటిడి దత్తత తీసుకుంది. అప్పటినుంచి అన్నమయ్య జయంతి వర్ధంతి ఉత్సవాలతో పాటు చెన్నకేశవ సిద్దేశ్వర స్వామి వార్షికబ్రహ్మోత్సవాలను టీటీడీఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా రని చెప్పారు. అయితే తాళ్లపాకలో ఇంకా చారిత్రాత్మక మైన పురాతన ఆలయాలు శివలింగాలు, ఉన్నాయని గ్రామస్తులు చెబుతూనే ఉన్నారు. ఇప్పుడు తాళ్లపాక మొదటి చెరువులోని నేరెళ్ల గడ్డలో చరిత్ర కలిగిన శివలింగం బయట పడటంతో తాళ్లపాక వాసుల మాటలు నిజమయ్యాయని పేర్కొన్నారు. తాళ్లపాక గ్రామంలో అన్నమయ్య నడియాన కొన్ని ప్రదేశాల్లో, అన్నమయ్య గడ్డి కోస్తున్నప్పుడు చిటికెన వేలు తెగిన చోటు తాళ్లపాక పొలంలోని మద్ది చెట్టు వద్ద ఆనవాళ్లు ఉన్నాయని, అదేవిధంగా సిద్దేశ్వర స్వామి ఆలయ సమీపంలో గ్రామ దేవత పావురమ్మ మందిరం ఎత్తైన గోపురంతో ఉండేదని.. ప్రస్తుతం ఆ ఆలయం కూలిపోగా విగ్రహం మాత్రం ఉందని, పాఠశాల ఆవరణంలో గుడ్డెయ్య గా పిలువబడే పెనగలూరు మండలం కంబాల గుంట గ్రామానికి చెందిన సుబ్బదాసు ఆధ్యాత్మిక రచనలు చేసిన అంధుడి సమాధి ఉందని .. గ్రామ సమీపంలోని గుర్రాలగడ్డలోచారిత్రాత్మకచరిత్రకలిగినఆలయ ఆనవాళ్ళ తో పాటు చిన్న శివలింగం కనిపిస్తోందని తాళ్లపాక గ్రామస్తులు తెలిపారు. ఇప్పుడు శివలింగం బయల్పడిన ప్రదేశం నేరెళ్లగడ్డ పేరుతో పిలువబడేదని ఇక్కడ ప్రతి ఏటా మొలకల పూర్ణిమ రోజున రాచపాళెం రాజులు మొలకలు విత్తే ముందు ఇక్కడ పూజలు చేసేవారని పూర్వీకుల ద్వారా తెలిసినట్లు ఆడిటర్ ఎస్ఎస్ పంత్ చెబుతున్నారు. వీటన్నింటిపై టిటిడి వారు పరిశోధనలు చేస్తే తాళ్లపాక లో మరికొన్ని చారిత్రాత్మక విషయాలు వెలుగులోకి వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తాము వినతిపత్రం అందజేసిన వెంటనే తాళ్లపాక అభివృద్ధికీ శ్రీకారం చుట్టిన తిరుమల తిరుపతి దేవస్థానంలో ఈవో శ్యామలరావుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ తాళ్లపాక గ్రామస్తులు జవ్వాజిమోహనరావు,అదృష్టదీపుడు,సుదర్శన్, నారాయణ, భాస్కర్, వేద పండితులు భక్తవత్సలం, తాళ్లపాక గ్రామంలోని మహిళా భక్తులు, యువతి యువకులు రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

# పేదరికం నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రజలు భాగస్వాములు కావాలి




**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోప్రభుత్వ, ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన పీ 4 సర్వే ద్వారా అట్టడుగున ఉన్న 20% శాతం కుటుంబాలను గుర్తించి వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచడం, కుటుంబాల ఆర్థిక పరిస్థితి సామాజిక స్థితి మరియు అవసరాలను అంచనా వేయడం ద్వారా కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి పేదరిక నిర్మూలన కోసం స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా అధికారులు సిబ్బందితో కార్యక్రమం చేపట్టినట్లు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియో జకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. కలికిరి పట్టణంలోని హేమాచారి కళ్యాణ మండపంలోనియోజకవర్గ స్థాయిలో తహసీల్దార్లు పలు శాఖల అధికారులు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో ఆయన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి మన ప్రజలఆదాయంలోవరల్డ్‌నెంబర్ 1గా ఆంధ్రప్రదేశ్ నిలవాలన్న సంకల్పంతో ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో ఈ కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతుందని కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగిందని అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా పేదరికంలో దిగువన ఉన్నటువంటి 20% శాతం కుటుంబాలకు వెతికి వారి యొక్క స్థితిగతులను ఆర్థిక ప్రమాణాలు పెంచేందుకుగానువారినిఎంచుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పీ4 సర్వే కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని ఆయన అన్నారు. ఈ పీ 4 విధానం ద్వారా అట్టడుగున ఉన్న 20 శాతం మందికి మేలు జరుగుతుందని, ప్రభుత్వ, ప్రైవేటు ప్రజలు భాగస్వాములై పేదరిక నిర్మూలన కోసం పనిచేయాల్సి ఉంటుందని సంపద స్థితిలో ఉన్న వారిలో 10% శాతం మంది అట్టడుగున ఉన్న వారిలో 20% శాతం మంది పేదలకు దత్తత తీసుకోవాల్సి ఉంటుందని కూడా ఆయన ఈ కార్యక్రమంలో తెలియజేశారు. దీని ద్వారా ఆర్థిక అసమానతలు రూపుమాపచ్చని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునిందని అందులో భాగంగా పీలేరునియోజకవర్గఅభివృద్ధి కోసం మార్గదర్శకులు ముందుకు రావాలనిఈకార్యక్రమంలోఅందరూ భాగస్వాములు కావాలనిఆయనపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గతహసీల్దారులు, విద్యుత్ అధికారులు, సచివాలయ సిబ్బంది, పలు శాఖల ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కూటమి కార్యకర్తలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



# ఎంసెట్ స్టడీ మెటీరియల్ పంపిణీ



**నందలూరు,మేజర్‌న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల (హై స్కూల్ ప్లస్)లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థినులకు సోమవారం సాయంత్రం ఎంసెట్ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ప్రధాన ఆచార్యులు (ఎఫ్ ఎ సి) గంగనపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలోఅధ్యాపకులువిద్యార్థినులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంచే పంపిణీ చేయబడిన ఈ మెటీరియల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఎంసెట్లో మంచి మార్కులు సంపాదించడం ద్వారా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకటసుబ్బయ్య, పి విజయ కుమారి, వల్లూరు మస్తాన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్, శిల్పి ఆనందచారి, జీవి ప్రసాదరావు, గొంటుముక్కల వెంకటరమణ, గీత, జ్యోతి ప్రియా, గౌరీ, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి తదితరులు పాల్గొన్నారు.

# డెంగు పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** డెంగ్యూ వ్యాధి సోకకుండా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ శ్వేత పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నూలువీడు పంచాయతీ కేంద్రంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా స్థానిక విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణంగా డెంగ్యూ వ్యాధి దోమల వల్ల వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీటి తొట్లలో గుంతలలో దోమ లార్వా వల్ల ఇవివ్యాప్తిచెందుతాయని పేర్కొన్నారు. మన ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మూర్కినీరు లేకుండా చూసుకోవాలని, నీటిని ఎక్కువ కాలం నిలువ ఉంచకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు జయరామయ్య, శ్రీనివాసులు రెడ్డి, ఎంపీహెచ్వో అహ్మద్, స్థానిక వైద్య సిబ్బంది కళావతి, అనార్కలి తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు అండగా నిలిచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

– మామిడి రైతులపై వైసీపీ నాయకులది కపట ప్రేమ – మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా వ్యాఖ్యలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా,బంగారుపాళ్యం మండలంలో మామిడి రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్న సందర్భంలో వారి సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్పందించడం హాస్యాస్పదంగా ఉందని,గత ఐదేళ్ల వైసీపీ పాలనపై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రమైన విమర్శలు చేశారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించక పోవడం వల్ల పెద్ద ఎత్తున ఆర్థిక ఇబ్బందులు ఎదురవు తున్నాయని పేర్కొన్నారు. సోమవారం పట్టణం లోని బెంగళూరు బస్టాండ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జహ మాట్లాడుతూ మామిడి రైతులపై జగన్ ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపలేదన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన సహాయాన్ని అందించలేదన్నారు. వైసిపి పాలనలో మామిడి రైతులు,పాడి రైతులు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోనే సహజ వనరులను యదేచ్ఛగా దోపిడీ చేశారన్నారు. వారు



చేసిన అరాచకాలు అన్నిఇన్నీ కావని విమర్శించారు. వారి దౌర్జన్యాన్ని ప్రత్యక్షంగా చూసిన ప్రజలు 2024 ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల పక్షాన నిలబడి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలు చేపట్టారని తెలిపారు. రైతులను ఆదుకోవడం తెలుగుదేశం పార్టీ ధ్యేయమని,రైతుల ఆకాంక్షలకు అను గుణంగా ప్రభుత్వ విధానాలను రూపొందించ నున్నా మన్నారు. ఈ నేపథ్యంలో మామిడిరైతులకుఅవ సరమైన ప్రోత్సాహం,మద్దతు కల్పిస్తూ చంద్రబాబు నాయ కత్వంలో ప్రభుత్వం ముం దుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని,అనవసరపు ఆరోపణలు మాని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, పోతబోలు సుధాకర్,బాలుస్వామి,నాగూర్ వలి,ఎస్.ఆర్.షంషీర్,శ్రీరామసహదేవ నాయుడు, రామిశెట్టి కృష్ణ (కమలామ్రి),బీదం గురునాథ్ యాదవ్,తమ్మిశెట్టి రామకృష్ణ, కంచర్ల మల్లికార్జున నాయుడు,జెసిబి వేణు, డి.రమేష్ రెడ్డి,రామిశెట్టి రెడ్డి కేశవ,బండి పవన్ కుమార్,బోనాసి జాన్ బాబు,జీవి నాయుడు,మంజునాథ్, రెడ్డి రాయల్,బైగారి భారతి నాయుడు,మాజీ కౌన్సిలర్లు రాధమ్మ,పులి మహాలక్ష్మి,శ్యామలమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హలో మేడమ్స్ బట్టల షాపు నూతనంగా ఓపెనింగ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ఆంధ్ర బ్యాంక్ సమీపంలో ఉన్న కాంప్లెక్స్ నందు రాఘవరాజపురం సర్పంచ్ ఆర్ వి రమణఆధ్వర్యంలోహలోమేడమ్స్‌బట్టలషాపునునూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కె శ్రీనివాసులు, ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి, మంగంపేట ప్రముఖ పారిశ్రామికవేత్త గుత్తి రెడ్డి హరినాద్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసుల రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార రంగంలో బట్టల షాపు విజయవంతంగా జరుగుతుందని ప్రస్తుత కాలంలో నూతన వస్త్రాలకు యువత ప్రాధాన్యత ఇస్తున్నదని వారు తెలియజేశారు. దినదినాభివృద్ధితో వ్యాపార రంగంలో ఆర్ వి రమణ విజయంసాధించాలనివారుఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వైసిపికి చెందిన ప్రముఖులుజడ్పిటిసిపాలెంకోటరత్నమ్మచంద్ర,సర్పంచులుకొప్పల శంకరయ్య, దార్ల చంద్రశేఖర్ ఆనాల చెంగల్రెడ్డి దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు హరి కృష్ణా రెడ్డి , దొంతి రెడ్డి రాజారెడ్డి, కె రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఇంఛార్జి మంత్రి పర్యటనకు హాజరైన శ్రీరామ్ చినబాబు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలో సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి,ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టిడిపి తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జీ జయచంద్ర రెడ్డి, పరిశీలకులు మల్లికార్జున నాయుడుతో కలిసి పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు. ఆయన వెంట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ టీడీపీ నాయకులు మార్పురి వరుణ్,మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్,తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి,పూసా మోహన్ రెడ్డి,బైగారి శశి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ జిల్లా టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజులు అన్నమయ్య జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలోనడిపిస్తున్నారన్నారు. ముఖ్యంగా మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి





సహకారం అందిస్తున్నారని తెలియజేశారు. ఈ నియోజకవర్గాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తుండడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ బాబులు సైతం అన్నమయ్య జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఇన్చార్జి మంత్రి పర్యటన దిగ్విజయంగా ముగిసిందని,మున్ముందు పార్టీ శ్రేణులుకలిసికట్టుగాపనిచేసిస్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోపెద్దఎత్తున తెలుగుదేశంపార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడీమేడ్స్ బట్టల షాపు ప్రారంభోత్సవానికి హాజరైన డిఆర్‌యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు పట్టణ పరిధిలో రాఘవ రాజాపురం సర్పంచ్ ఆర్ వి రమణ సోదరులు ఆర్ సుధాకర్ బాబు నూతన బట్టల దుకాణం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ సీపీ రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్ డి ఆర్‌యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ కన్వీనర్ మధుసూదన్ లు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన మీ వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ అష్టైశ్వర్యాలతో ముందుకు కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని దుకాణం యజమానులకు కలియుగ వైకుంఠనాథుడు చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధి లింగం మధుసూదన రావు న్యాయవాది, గల్లా శ్రీనివాసులు,సుబ్రమణ్యం, మహేష్, వెంకటేశు , గంగాధర్ పాల్గొనడం జరిగింది.



## క్షతగాత్రులను పరామర్శించిన వైసీపీ నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** నిన్నటి దినం పుల్లంపేట మండలం రెడ్డిపల్లి వద్ద మామిడికాయల లారీ బోల్తపడి సుమారు రైల్వే కోడూరు మండలానికి చెందిన 9మంది మృతి చెందగా 5మందికి గాయాలుగా వారి కుటుంబ సభ్యులనుగాయపడినవారినిపరమర్శించినవైయస్ఆర్సీపీనాయకులు రైల్వేకోడూరు సర్పంచ్ శివయ్య, చేన్నంశెట్టి రమేష్, మందల నాగేంద్ర ,రత్తయ్య, నాగరాజా, కుప్పాల శంకరయ్య, సుబ్బరాయుడు మొదలవారు పాల్గొన్నారు

## భౌతిక కాయాల వద్ద నివాళులర్పిస్తున్న పంతగాని నరసింహ ప్రసాద్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** స్థానిక నియోజకవర్గంలోని ఓబుల వారిపల్లి మండలం రెడ్డిపల్లి కట్ట వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు వెళ్లి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని టిడిపి యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా కూలితో జీవనం గడిపే సందర్భంలో ఈ సంఘటన జరగడం అత్యంత బాధాకరమైన విషయం అని ఆయన అన్నారు. దాదాపు శెట్టిగుంట గ్రామంలోనే ఎస్టీ కాలనీలో దాదాపు 7మంది ఒకే కుటుంబానికి చెందిన ఏడు మంది మృతి చెందడం అందులో భాగంగా గ్రామంలోని 9 మంది మృతి చెందడం తీవ్ర మనస్థాపాన్ని గురి చేసిందని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం నుండి సహాయ సహ కారాలు ఆయన అన్నారు. ముఖ్యంగా బాధ్యత కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు నియోజకవర్గంలో నిన్న రాత్రి మామిడికాయల లోడుతో రాజంపేట నుండి కోడూరు వైపు వెళ్తున్న ఐచర్ (టెంపో ) వాహనం రెడ్డిపల్లి చెరువు కట్టపై బోల్తా పడి శెట్టిగుంట ఎస్టీ కాలనీ కి చెందిన 8మంది కూలీలలు మృతి చెందగా 13 మంది గాయపడగ ఈరోజు ఉదయం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గాయపడ్డవారిని పరామర్శించి వారికీ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సుచించి అనంతరం పోస్టు మార్ధమ్ గదిలో మృతు దేహాలను చూసి చలించిపోయి తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తంచేస్తూ పత్రిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రమాదం జరిగి 12 గంటలపైన కావస్తున్న అధికారులు మంత్రులు నామ మాత్రంగా వచ్చి వెళ్లారే కానీ నష్ట పరిహారం ప్రకటించకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన కోటమి ప్రభుత్వంపై మండిపడ్డారు గతంలో ఓబులవారిపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో ఇదే తరహా బస్సు ప్రమాదం జరగగా అప్పటి ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి గారు 24 గంటలు గడవకముందే బాధితులకు 10లక్షల రూపాయలు ప్రకటించి చెక్కును వారికీ అందించామని, ఇలాంటి ప్రమాదాలు దృష్టిలో ఉంచుకొని పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి , నేను, అనేకసార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి నితిన్ ఘడ్కరిని కలిసి 2300 కోట్ల రూపాయలతో కడప





నుండి రేణిగుంట వరకు గ్రీన్ ఎక్స్ప్రెస్ హైవే ని మంజూరు చేయించామని కానీ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇంతవరకు పనులు మొదలవలేదని, ఇప్పటికైనా పనులు ప్రారంభిస్తే కొద్దివరకు నివారించవచ్చని వైయస్సార్సీపీరాష్ట్ర అధికార ప్రతినిది నియోజకవర్గ ఇన్చార్జ్‌మాజీశాసనసభ్యులుకొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసులురెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు భృతి చెల్లించాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ – డిప్యూటీ తహసిల్దార్‌కి వినతిపత్రం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం తహసిల్దార్‌కి అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం నారా చంద్రబాబునాయుడు వెంటనే నెరవేర్చాలనీ,నిరుద్యోగ భృతి, ఉద్యోగం – యువతకు హక్కు ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ డిమాండు దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ, నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని,రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలనీ అన్నారు.అమరావతిని జీవనాధారంగా గుర్తించి 26 జిల్లాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ డిమాండు చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా కార్యవర్గ సభ్యులు పాలతొట్టి విజయ్ పాల్గొన్నారు.

## సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

విగ్రహావిష్కరణ వేళ ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మదనపల్లి లైసెన్స్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఇంజ నీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆవిష్కరించారు. విగ్రహాన్ని ప్రారం భించక ముందు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లా డుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కే తలమానికమైన నాగార్జునసాగర్ డ్యాం నిర్మించిసాంకేతిక పరిజ్ఞానా నికి దర్పణం పట్టిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితంప్రతి విద్యార్థిఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. భారతరత్న అవార్డుగ్రహీత,ప్రపంచ స్థాయికట్టడా లను నిర్మించిన ఆదర్శనీ యుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని మదనపల్లిలో ఆవిష్కరిం చడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలి పారు. విగ్రహావిష్కరణకుసహకారంఅందించిన లైసెన్స్ ఇంజనీర్ల కృషినిఅభినందించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ ఆవరణంలో విద్యార్థుల కోసం నిర్మించిన డైనింగ్ హాలును ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. త్వరలో ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుచేతుల మీదుగా డైనింగ్ హాల్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్స్ జాకీర్, మహేంద్ర, నాగరాజా ,బాబాజీ, సురేష్, రవీంద్ర బాబు,చిన్నరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ప్రభాకర్ నాయుడు, హెడ్మాస్టర్ రమణారెడ్డి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎముకల పటుత్వానికి ఉచిత వైద్యపరీక్షలు

– 120 మందికి బోన్ డెన్సిటీ టెస్టులు : మందుల పంపిణీ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏపీ ఆయుర్వేద మెడికల్‌ప్రాక్టీషనర్స్‌సంఘం,బెటర్‌లైఫ్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఎముకల సాంద్రత (బోన్ డెన్సిటీ) పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా సుమారు 120 మందికి పరీక్షలు నిర్వహించగా,నొప్పుల సమస్యలు ఉన్నవారికి జండూ,ఏవిఎన్ సంస్థల సహకారంతో ఉచితంగాఆయుర్వేదమందులుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య,డాక్టర్ దీప్తిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎముకల ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా మోకాళ్లు,నడుము వంటి ప్రాంతాల్లో నొప్పులు ఉండే వారు నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. ఇప్పటికే తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో దాదాపు 20 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. మోకాళ్లనొప్పులు,నడుము నొప్పులు,సోరియాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదం ద్వారా సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ పద్మ,డాక్టర్ దివ్య,డాక్టర్ దీప్తి, ముని వెంకటప్ప, సునంద, దినేష్, జగన్నాథం ,జండూ కంపెనీ ప్రతినిధులు,ఏ.వి.ఎన్ సంస్థ ప్రతినిధి హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సిఎన్ఆర్ కాలేజీలో శక్తి యాప్‌పై అవగాహన



**పీలేరు మేజర్ న్యూస్ :** ఫోన్ ఊపినా పోలీసులు వస్తారు –'శక్తి'గురించిప్రతిఒక్కరూతెలుసుకోవాల్సిందే. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం 'శక్తి' యాప్‌ను అందుబాటులోకి పోలీసు శాఖ తీసుకొచ్చిందని హెడ్ కానిస్టేబుల్ దశరథ్ అన్నారు.అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి సూచనల మేరకు పీలేరు లోని సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు శక్తి ఆప్ గురించి వివరించడం జరిగింది.పలువురు మహిళలు తాము ఎదుర్కొంటున్న వేధింపుల నుంచి ఎలా బయటపడాలో అర్థంకాక సతమతమవుతుంటారు. ఇక వారికి ఎలాంటి ఆందోళనా అక్కర్లేదు. ఏపీ పోలీసు శాఖ తీసుకొచ్చిన 'శక్తి' యాప్‌ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని, అందులో ' ఎస్ఓఎస్' ఆప్షన్‌పై నొక్కితే చాలు, నిమిషాల్లో పోలీసులు ఘటనాస్థలికి వచ్చి, రక్షిస్తారు. ఒంటరిగా ప్రయాణం చేసేటప్పుడు 'శక్తి' యాప్‌లో 'సేఫ్ ట్రావెల్' ఆప్షన్‌ను ఎంచుకుంటే చాలు, ధీమాగా, ధైర్యంగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చునని హెడ్ కానిస్టేబుల్ దశరథ్ అన్నారు.రాష్ట్రంలోని మహిళలు, చిన్నారుల భద్రత, రక్షణ కోసం పోలీసు శాఖ ఈ 'శక్తి' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందనీ,ఫోన్ ఊపినా పోలీసులు వస్తారని: అత్యవసర పరిస్థితులు, ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని ఎస్ఓఎస్' ఆప్షన్‌పై నొక్కితే, వెంటనే 10 సెకన్ల నిడివిగల వీడియో, ఆడియో ఆటోమేటిక్‌గా రికార్డై ఘటనా స్థలం లొకేషన్‌తో సహా పోలీసు కంట్రోల్ రూమ్‌కు వెళ్లిపోతుంది. దీంతో బాధితురాలు ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నారో పోలీసులకు అర్థమవుతుంది. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారు. యాప్ సెట్టింగ్స్‌లోని 'హ్యాండ్ గెస్చర్' అనే ఆప్షన్ ఆన్ చేసి పెట్టుకుంటే, ఎస్ఓఎస్ బటన్ నొక్కలేని పరిస్థితుల్లో ఉన్నా సరే, ఫోన్ అటూఇటూ గట్టిగా ఊపినా పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరుతుందని కానిస్టేబుల్ సుధాకర్ అన్నారు. మహిళా పోలీస్ శోభారాణి మాట్లాడుతూ మహిళలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికిఒంటరిగా ప్రయాణిం చేసందర్భాల్లో యాప్‌లోని 'సేఫ్ ట్రావెల్' ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలని. అందులో 'న్యూ ట్రాక్ రిక్వెస్ట్'లోకి వెళ్లి బయల్దేరిన ప్రాంతం, గమ్యస్థానం వివరాలు, వెళ్తున్న వాహనం నంబరు తదితరాలు ఎంటర్ చేయాలి. వాహనాన్ని, అది వెళ్లే మార్గాన్ని పోలీసు కంట్రోల్ రూం నుంచిగమనిస్తారు.వాహనం నిర్దేశిత మార్గంలో కాకుండా వేరే మార్గంలో వెళ్తుంటే, వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, ఆమెను కాపాడతారని అన్నారు. గృహహింస, కుటుంబ తగాదాలు తదితర అంశాలపై ఫ్యామిలీ కౌన్సెలింగ్ తీసుకునేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడు తుందనీఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు వారి సెల్ ఫోన్లలో ఈ యాప్ ను ఇన్స్టాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లావణ్య, అధ్యాప కులు రాధాకృష్ణ, నరసింహులు, చంద్రశేఖర్, సంతోష్, జానకి, అజిత, రషీద విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళలు నిరసన

– ఎంపీడీవో కార్యాలయంలో వినతి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని వేములేటికోట పంచాయతీ,బండమీదపల్లెకు చెందిన మహిళలు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ సుమారు 80 కుటుంబాలు నివాసముండే మా గ్రామానికి నీటి సమస్య తలెత్తిందని,గతంలో ఎంపీ నిధులతో ఒక్కబోరు,ఎమ్మెల్యే నిధులతో ఒక్కబోరు వేయడం జరిగిందని,ఆ బోర్లతో ఇన్నిరోజులు తాగునీటికి సమస్య లేకుండా ఉండేదన్నారు.ప్రస్తుతం ఆ బోర్లలో భూగర్భ జలాలు అడుగంటడంతో నీటి సమస్య మొదలైన్నారు.సమస్యను పరిష్కరించాలంటూ వేములేటికోట సెక్రెటరీ సునీత తెలియజేశామని, నీళ్ల ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఒకటి రెండు నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసిన 80 కుటుంబాలకు చాలడం లేదన్నారు.కావున అధికారులు స్పందించి గ్రామానికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.నీటి సమస్య తీర్చాలని మండల ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేశామని,ఎంపీడీవో మంత్రి పర్యటనకు వెళ్లినందున ఎంపీడీవో ఆఫీస్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హేమకుమార్ కు వినతిపత్రం అందజేసినట్లు బండమీదపల్లె మహిళలు తెలిపారు.



## మండల పంచాయతీ కార్యదర్శి కమిటీ ఎన్నిక



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం లోగల 11 పంచాయతీ కార్యాల యాల్లో పనిచేస్తున్న కార్యదర్శులు కలసి ఎం పీడీవో కార్యాలయం నందు కమిటీ ఏర్పాటు చేసి అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి మరియు సభ్యులతో ఒక నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్ఆధ్వర్యంలోఏకగ్రీవంగా ఎన్నికైన పత్రాలుఅందజేశారు.ఇందులో అధ్యక్షుడుగా నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి బి.సురేష్ కుమార్, కార్యదర్శిగా ఎర్ర చెరువు పల్లికార్యదర్శిసంపత కుమార్, కోశాధికారిగా అడపూరు కార్యదర్శి నరసింహులు గౌరవ అధ్యక్షుడుగా నందలూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఎంపిక కావడం జరిగింది. సభ్యులుగా అయ్యావారయ్య, మమత, మాధురి, సురేష్ కుమార్, హనీఫ్, వెంక సుబ్బయ్య, వెంకట రమణ, వెంకటయ్యలు కలసి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల కమిటీ అధ్యక్షుడిగా జి అశోక్



**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి మండలంలో పంచాయతీకార్యదర్శులయూనియన్ ఏర్పా టుకు మండల డిప్యూటీ ఎంపీడీవో రియజ్ అహ్మద్అధ్యక్షతన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, కలికిరి నందు నిర్వహించడం జరిగింది. ఇందులో పంచా యతీ కార్యదర్శి సంఘంఅధ్యక్షుడుగా అశోక్, ఉపాధ్యక్షులుగా బి.నవాజుల్లవి.గంగాదేవి,కోశాధికారిగా జి. గిరి, మీడియ కార్యదర్శిగా తనుజ, ప్రధాన కార్యదర్శిగాబి.గోపి,సభ్యులుగా బి.తిమ్మారెడ్డి, సాయి కృష్ణ , మౌనిక జెనీఫా, మునిరాజా, రామ్మూర్తి నాయుడు ని నియమించబడినది. సదరు సమావేశంనకు మండల పరిదిలో గల కార్యదర్శులందరూ హాజరు అయ్యారు.

## ఎమ్మెల్యే జహాను సన్మానించిన ఆర్టీసీ ఈయు నాయకులు

– కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాను ఏపీపిటిడి మదనపల్లి-1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడిగా ఇటీవల ఎంపికైన నాగూర్ వలి (షో ఆప్ శీనా) ఆధ్వర్యంలో సోమవారం బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాదిక్ అలీ,వన్ డిపో ప్రెసిడెంట్ మధుసూదన్,సెక్రటరీ ఈశ్వరప్ప,శేఖర్ టూ డిపో నుండి ఎం.సురేష్,జిల్లా అధ్యక్షులు ఆనంద్ బాబు,డిపో సెక్రటరీ హుస్సేన్, డిపో ప్రెసిడెంట్ పూల శ్రీనివాసులు,డిపో ట్రెజరర్ మధుకర్, జాయి ంట్‌సెక్రెటరీబిట్టిమధు,సెల్వి,ప్రకాష్, కుమార్, బీసీఎస్ నాయక్, నారాయణ స్వామి తదితరులు ఎమ్మెల్యేని సన్మాని ంచిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఎంప్లాయిస్ యూనియన్ పని చేయాలని సూచించారు.అదేవిధంగా నూతన గౌరవాధ్యక్షుడు నాగూర్ వలికి శు భాకాంక్షలు తెలిపారు.తెలుగుదేశం పార్టీలో ఎంతో కష్టపడి పనిచేస్తూ అందరి మన్ననలు అందుకున్నారని,అదే తరహాలో కార్మికుల సంక్షేమానికి,వారిసమస్యలపరిష్కారానికి ఎల్లప్పుడూ ముం దుంటారని స్పష్టం చేశారు.అనంతరం నాగూర్ వలి మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహాయ,సహకారాలతో రాజకీయాలలో రాణిస్తున్నా నని, ఆయన ఆశీస్సులతో ఎంప్లాయిస్ యూనియన్ గౌర వాధ్యక్షుడిగా రాణిస్తానని ధీమా వ్యక్తం చేశారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి అటు ఏపీఎస్ఆర్టీసీకి,ఇటు తెలుగుదేశం పార్టీకి మంచిపేరు తీసుకొస్తానని ఆయన స్పష్టం చేశారు.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి కలిసిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పోతుల సాయినాథ్

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువులో రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి, ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పోతుల సాయినాథ్..ఈ సందర్భంగా స్వయంగా జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి జనసేన కార్యాలయానికి వెళ్లిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..మనమంత ఎన్డీయే కూటమి కుటుంబం సభ్యులమని, అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించిన మంత్రి..భవిష్యత్తులో అన్ని కార్యక్రమాలు కలిసి చేపడదామని పిలుపునిచ్చిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మరియు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయ చంద్రరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోనీ జనసేన నాయకులు పాల్గొన్నారు.



## నిరాడంబరంగా గుత్తికొండ త్యాగరాజు జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు,ప్రముఖులు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్టపైన వెలసిన శ్రీ మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించడం జరిగింది.అనంతరం పద్మశాలి సంక్షేమ సంఘం గ్రీన్ హార్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన గుత్తికొండ త్యాగరాజు పుట్టినరోజు వేడుకలు నిరాడంబరంగా జరిగాయి.ఇందులో భాగంగా గుత్తికొండ త్యాగరాజు కుటుంబ సభ్యులు,పద్మ శాలి సంక్షేమ సంఘం,గ్రీన్ హార్ట్ సంస్థలకుటుంబసభ్యులసంయుక్త ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.అలాగే పలువురు సభ్యులు దుశ్యాలువ, పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా త్యాగ రాజుమాట్లాడుతూప్రతిఒక్కరు కులమతాలకు అతీతంగాస్నేహి తులు, బంధుమిత్రుల సమక్షంలో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపు



కోవడంఎంతోసంతోషంగా వుంటుందన్నారు.ఇలా చేసుకోవడం వలన మానవ సంబంధాలు బలపడుతాయని పేర్కొన్నారు. సం ఘంలోని కుటుంబసభ్యులుఇదేవిధంగాచేసుకోవాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలోపద్మశాలిసంక్షేమసంఘం అధ్యక్షులు వెంకట సుబ్బ య్య, ముర హరి,గుత్తిశ్రీరాములు,అమంచిమురళి,రెడ్డెప్ప,జెవి రమణ, రమేష్, మధు,భాస్కర్,ప్రభాకర్,కోనాభాస్కర్,మల్లికార్జున నాయుడు, హెూటల్ శంకర,దయ్యాల శ్రీనివాసులు,గంగా దేవి,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సత్తెమ్మ నీకు దిక్కు ఎవరమ్మా..?

▪ నీకు సంకెళ్ళు వేస్తే ఎలా? ▪ దేవతలు కూడా కబ్జా బాధితులే ▪ మా దేవతకు విముక్తి కల్పించాలని వేసుకుంటున్న గ్రామస్తులు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** దేవుళ్ళకే దిక్కు లేకుండా పోతుంది.అందరూ చనిపోతే దేవుళ్ళ దగ్గరికి పోతాం అంటారు.కానీ బతికి ఉండగానే కబ్జా దారుల స్వార్థానికి సత్తెమ్మ ను కూడా కాపాడే దిక్కు లేదని వాపోయే పరిస్థితి దాపురించింది. గతంలో అధికారులు అక్కడ సర్వే నిర్వహించి సత్యమ్మ తల్లి ఉన్న స్థలం గ్రామ కంఠం అని తేల్చి



సర్వే చేసిన ఆక్రమణదారులు మాత్రం మా వెనకాల పెద్ద పెద్ద అధికారులు ఉన్నారు, కావాలంటే ఎవరు అడ్డొస్తే వారిపై బెదిరింపులకు దిగుతామంటూ గ్రామస్తులను కూడా బెదిరిస్తూ సత్తెమ్మ తల్లికి గ్రామస్తులకు అడ్డుగోడ కట్టేశారు. పుల్లంపేట మండలం రామక్కపల్లిలో కనీసం దైవాన్ని కూడా వదలని సం ఘటనలు చూస్తుంటే మనిషి ఎంత దిగజారిపోతు న్నారో ఇట్టే అర్థమవుతుంది. ఇదే విషయంపై సోమవారం సత్తెమ్మ తల్లి స్థల సమస్యపై డిప్యూటీ తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారికి రామక్క పల్లి గ్రామస్తులు వినతి పత్రం అందించడం జరిగింది. పుల్లంపేట మండల రామక్క పల్లి గ్రామానికి చెందిన సత్యమ్మ తల్లికి పూజ చేసే గ్రామకంఠం భూమికి గ్రామ రెవెన్యూ అధికా రులు గ్రామ స్థులు విన్నపం మేరకు అనేకసార్లు సర్వే చేసి హద్దులు నిర్ణయించినప్పటికీ అధికారు లను సైతం లెక్కచేయకుండా ఆకేపాటి రామ చంద్రారెడ్డితన బంధువర్గంలోఉన్న ఉన్నతాధికా రులు బలంతో పదేపదే రెవెన్యూ అధికారులను సైతం లెక్కచేయకుండా కొలతలు కొలచి నాటినా గ్రామకంఠం హద్దు రాళ్లను జెసిబి సహాయం తో తొలగించి పొలం దున్నడం జరిగిందనీ, అలానే గ్రామస్థులు పురాతన బావిని వెలికి తీసినప్పటికి గ్రామస్తులకు ఎటువంటి సమాచారం అందించ కుండా గ్రామకంఠం లో ఉన్న భావిని దౌర్జన్యంగా



పూడ్చివేయడం జరిగినదనీ, పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డును సైతం పగలగొట్టి సిమెంట్ రోడ్డు పైన ఫెన్సింగ్ నిర్మించడం జరిగినదనీ, గ్రామస్తుల సదరు ఆకేపాటిరామచంద్రారెడ్డినిసంప్రదిస్తే గ్రామస్తులను దుర్భాషలాడుతూ, గ్రామస్థులపై దౌర్జన్యానికి పాల్పడుతూ ఉన్నాడనీ, కావున రెవెన్యూ అధికారులు స్పందించి సదరు వ్యక్తి పైన వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకొని, గ్రామ కంఠం లో ఉన్న ఫెన్సింగ్ తొలగించ వలసినదిగా కోరారు. సత్తెమ్మ తల్లి స్థల సమస్యలపై డిప్యూటీ తహసిల్దార్ మండలఅభివృద్ధి అధికారి స్పందిస్తూ గ్రామస్తులకు న్యాయంచేకూరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



# రహదారులున్న బస్సు సౌకర్యం ఏది

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు - పట్టించుకోని అధికారులు



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండలంలో గ్రామీణ ప్రాంతాలకు తారు రోడ్లు ఉన్న బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పెడుతున్నారు నిత్యం గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది ఆటోలో ఎక్కడ ప్రమాదాలకు గురవుతాయని అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రజలు ప్రయాణించవలసిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు ఏర్పాటు చేశారు తప్ప బస్సు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు మండలంలోని పాలెం గడ్డ పాపన్న గారి పల్లి చిన్నబిడికి దేవపట్ల చిన్నమండెం గ్రామాలకు గతంలో ఆర్టీసీ బస్సులు ఉండేవి అప్పట్లో ఆర్టీసీ అధికారులు బస్సులను ఎందుకు ఆపేసారో అర్థం కావడంలేదని ప్రజలు చెబుతున్నారు ఈ గ్రామాలనుంచి నిత్యం ప్రజలు ఆటోలలో పట్టణ కేంద్రాలకు తరలి వెళ్తుంటారు ఉదయం సాయంత్రం సమయంలోఆదేశాధికారులుబస్సులనునడిపితే బాగుండదని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తారు రోడ్డున పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు



# తొమ్మిది మంది చనిపోవడం బాధాకరం

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ▪ ప్రమాద కారణాలపై ఆరా..నిశితంగా పరిశీలన ▪ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపల్లె చెరువు గట్టు మీద నుండి ఆదివారం రాత్రి మామిడికాయల లారీ బోల్తా పడిన ప్రమాద ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్.పి వి.విద్యాసాగర్ నాయుడు పరిశీలించారు. ఈ ప్రమాదంలో లారీ పై నున్న 21 మందిలో 9 మంది కూలీలు మృతి చెందారు. 12 మందికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును మరియు అందుకు కారణాలను నిశితంగా పరిశీలించారు. ప్రమాద ఘటనపై జిల్లా ఎస్.పి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అధిక లోడు, లారీ పైన కూలీలను ఎక్కించుకోవడం, ఓవర్ స్పీడ్ తో వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా ఎస్.పికి వివరించారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మామిడి కాయల లారీ బోల్తా పడి 9 మంది కూలీలు



మరణించిన దురదృష్టకర సంఘటన పట్ల నేను తీవ్ర దిగ్భ్రాంతిని, బాధను వ్యక్తం చేస్తు న్నాను. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవా లని ఆశిస్తున్నాను. సంఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలించాము. ఈ ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా దర్యాప్తు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలనుపాటించాలని,వాహనదారులు అతి వేగం, నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తగా నడపాలని విజ్ఞప్తిచేస్తున్నాను.కూలీలనుతరలిస్తున్న సమయం లో, యజమానులు గానీ, సంబంధిత వ్యక్తులు గానీ, లోడు ఉన్న వాహనాల మీద కూర్చోబెట్టరా దని, పలు జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసు కుంటామన్నారు. అధికలోడుతో వెళుతున్న వాహ నాలపై, కూలీలను వాహనాల మీద తరలిస్తున్న వారిపై, అధిక వేగంతో వెళుతున్న వాహన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులనుఆదేశించారు.ఇలాంటి దుర్ఘటనలు పున రావృతం కాకుండా చూసుకోవడం మనందరి బాధ్యత. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. జిల్లా ఎస్.పి గారి వెంట, జిల్లాఅదనపు ఎస్పీ (పరిపాలన) .యం.వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ .మనోజ్ రామనాథ్ హెగ్డే, రాజంపేట పట్టణ సీఐ రాజా, రైల్వే కోడూరు రూరల్‌సీఐవెంకటేశ్వర్లు,మన్నూరు సీఐ కులా యప్ప,పుల్లంపేటఎస్ఐశివకుమార్, ఓబులవారి పల్లి ఎస్ఐ మహేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో 9 మంది మృతి చెందడం బాధాకరం

- వృద్ధుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది
- రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్:** పుల్లంపేట మండల పరిధిలోని రెడ్డిపల్లి చెరువు కట్ట వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది కూలీలు చనిపోవడం చాలా బాధాకరమని, పొట్టకూటి కోసం కూలికి వెళ్లి ప్రమాద బారిన పడి చనిపోవడం మనసును కలచివేచిందని, రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలను పరిశీలించి, అలాగే గాయపడిన వారిని పరామర్శించారు. అనంతరం వైద్యులను అడిగి గాయపడిన వారి వైద్య వివరాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



# చంద్రబాబు నాయుడుతోనే సుపరిపాలన

డోర్ టు డోర్ కార్యక్రమంలో టిడిపి నాయకులు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు పూర్తి అమరావతి రాజధాని నిర్మాణం సంక్షేమ పథకాల లబ్ది చంద్రబాబు నాయుడు సుపరిపాలన తోనే సాధ్యమని టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి శివ ప్రసాద్ రెడ్డి ప్రతాపరెడ్డిలు తెలిపారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మోజా రెడ్డి సూచనల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం దేవపట్ట గ్రామంలోని అంబేద్కర్ కాలనీ ఆవుల వాండ్లపల్లి మోట కట్ల గ్రామంలోని ఎస్టీ కాలనీ గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వ హించారు. గడపగడపకు వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు తల్లికి వందనం ఉచిత గ్యాస్ ఇచ్చారని అన్నదాత సుఖీభవ త్వరలోనే రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు. ఏడాది పాలనలో గ్రామాలలో తాగునీటి సమస్య తీర్చమని సిమెంట్ రోడ్ల నిర్మాణం దాదాపు అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసినట్లుతెలిపారు.ఎస్టీకాలనీలో తాగునీటి సమస్య గుర్తించి మంత్రి ఆదేశాలతో తక్షణమే ట్యాంకర్ల ద్వారానీటిని సరఫరా చేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాటంరాజు, మల్లికార్జున్రెడ్డి,



మోహన్‌రెడ్డి,తిమ్మారెడ్డి,పఠాన్,బాబ్జి, నరసింహ నాయుడు, ఆలం సబ్, భాస్కర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,చరణ్ రెడ్డి చిన్న కృష్ణారెడ్డి, గంగాధర్ యాదవ్ గురు యాదవ్ హరి తదితరులు పాల్గొన్నారు.

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండల పరిధిలోని రెడ్డిపల్లె చెరువు గట్టు మీద నుండి మామిడికాయల లారీ బోల్తా పడిన ప్రమాద ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పి వి.విద్యాసాగర్ నాయుడు పరిశీలించారు.ప్రమాద కారణాలపై ఆరా తీసారు. ఓబులవారిపల్లె పరిధిలోని రెడ్డిపల్లె చెరువు గట్టు మీద నుండి ఆదివారం రాత్రి మామిడికాయల లారీ బోల్తా పడిన ప్రమాద ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్.పి వి.విద్యాసాగర్ నాయుడు ఆరా తీస్తూ, ఈ ప్రమాదంలో లారీ పై నున్న 21 మందిలో 9 మంది కూలీలు మృతిచెందారు. 12 మందికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అందుకు గల కారణాలను నిశితంగా పరిశీలించారు. ప్రమాద ఘటనపై జిల్లా ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అధిక లోడు లారీ పైన కూలీలను ఎక్కించుకోవడం, ఓవర్ స్పీడ్‌తో వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా ఎస్పీకి వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మామిడికాయల లారీ బోల్తా పడి 9 మంది కూలీలు మరణించిన దురదృష్టకర సంఘటన పట్ల నేను తీవ్ర దిగ్భ్రాంతిని, బాధను వ్యక్తం చేస్తున్నాను. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను.సంఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలిం చాము. ఈ ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా దర్యాప్తు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము అని అన్నారు. ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వాహనదారులు అతివేగం, నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తగా నడపాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కూలీలను తరలిస్తున్న సమయంలో యజమానులు గానీ సంబంధిత వ్యక్తులు గానీ లోడు ఉన్న వాహనాల మీద కూర్చోబెట్టరాదని, పలు జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికలోడుతో వెళుతున్న వాహనాలపై కూలీలను వాహనాల మీద తరలిస్తున్న వారిపై అధిక వేగంతో వెళుతున్న వాహన డ్రైవర్లపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులనుఆదేశించారు.ఇలాంటిదుర్ఘటనలుపునరావృతం కాకుండా చూసుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు.జిల్లా ఎస్.పి వెంట జిల్లా అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి రాజంపేట ఏఎస్పీ మనోజ్‌రామనాథ్ హెగ్డే,రాజంపేటపట్టణసీఐరాజా,రైల్వేకోడూరురూరల్‌సీఐ వెంకటేశ్వర్లు, మన్నూరు సీఐ కులాయప్ప, పుల్లంపేట ఎస్ఐ శివకుమార్, ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## రైతుల రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

తహశీల్దార్ శ్రీనివాసులు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం లోని రైతుల రెవిన్యూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు తంబళ్లపల్లె తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూగతరీ సర్వేలో రైతుల భూములు తారుమారుతోపాటుపలుసమస్యల పరిష్కారానికి రైతులు కార్యాలయం చుట్టూ తిరగకుండా వెంటనే పరిష్కారానికి అధికారుల ను పురమాయిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా విద్యార్థుల సర్టిఫికెట్లు సకాలంలో పంపిణీ తో పాటు కక్షిదారులు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఇండ్ల స్థలాలకు అర్హులైన లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్‌సకాలంలో అందిస్తున్నట్టు చెప్పారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకుంటే వెంటనే స్థలం మంజూరుకు సహకరిస్తానన్నారు.అదేవిధంగా తంబళ్లపల్లెతో పాటు మండలంలో స్మశాన వాటికల ఏర్పాటు పై స్పందించిన ఆయన త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పీర్ల పండుగ ఉత్సవాలను విజయవంతం చేయండి

– తుమ్మరకుంట గ్రామస్తుల పిలుపు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలం,తుమ్మరకుంట పంచాయతీ నందు జరుగుతున్న పీర్ల పండగ ఉత్సవాలను జయప్రదం చేయాలని తుమ్మరకుంటగ్రామస్తులపిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా ఈనెల 12వ తేదీ శనివారం గుద్దిలివేయడం జరి గింద న్నారు. అదేవిధంగాజులై16వతేదీబుధవారం తుమ్మర కుంట,తుమ్మరకుంట వారిపల్లెలో పీర్ల మెరవిణి,జులై 17 గురువారం సామాడపల్లి, బొమ్మిరెడ్డిపల్లి,గజ్జలవారిపల్లిపీర్ల మెరివిని, జులై 18వ తేదీ శుక్రవారం బండమీదపల్లి (ఎగువ,దిగువ),బురదవారిపల్లి పీర్ల మెరవని జూలై19వతేది శనివారం రాత్రి 7 గంటలకు అన్నదానం 20వ తేదీ ఆదివారం జల్ది,22వ తేదీమంగళవారంమునాల్లశాస్రంతో ముగుస్తుందన్నారు.కావున మండలంలోని మరియు నియోజకవర్గంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని తెలిపారు.



## జిల్లా ఇంచార్జ్ మంత్రికి స్వాగతం పలికిన పి.సురేంద్ర యాదవ్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం పర్యటనకు సోమవారం విచ్చేసిన అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి టిడిపి రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూఅన్నమయ్యజిల్లాఅభివృద్ధికి ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నార న్నారు.అదేవిధంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలోమౌలికసదుపాయాలుకల్పనకు కోట్లాది రూపాయలు మంజూరుచేస్తున్నారని కొనియాడారు.ఆయన నేతృత్వంలో తంబళ్లపల్లె నియోజకవర్గం మరింత గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా మంత్రి తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్య పూజ స్వామిని దర్శించుకున్న భక్తులు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** నిత్య పూజ కోనకు భక్తుల రద్దీ పెరగడంతో ఎండోమెంట్ శాఖ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు నిర్వహించారు సన్నిధానం క్యూలైన్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోప్ సిస్టం ఏర్పాటు నిర్వహించారు ఈ సందర్భంగా సోమవారం ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ మాట్లాడుతూ స్వామి వారి దర్శనం కోసం ఉమ్మడి కడప జిల్లాలోని పలు మండలాలు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని స్వామివారికి గణపతి పూజ పుణ్యాహవాచనం పంచామృత అభిషేకాలు వంటి పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ, అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు



## కుటుంబ సభ్యుల చెంతకు చేరిన ప్యారంపల్లి జయమ్మ

– ఎ.కవితా రాణి,డాక్టర్ జీవిఎస్ బాబు వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఇటీవల టూటౌన్ పోలీస్ స్టేషన్ వారి సమక్షంలో తిరుపతి రోడ్డులోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థచే నడపబడుచున్న ఆనంద వృద్ధాశ్రమం చెంత చేరినటువంటి జయమ్మ సోమవారం వారి కుటుంబీకుల చెంతకు చేరింది.వివరాల్లోకి వెళితే జూలై 11,2025న స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి పోలీసు వారి యొక్క ఆధ్వర్యంలో ప్యారంపల్లి జయమ్మ (65) సంవత్సరాలు మహిళలను తనకున్నవారు పట్టించుకోలేదని,నిరాధారణకు గురైనట్టుగా ఇక్కడ మన ఆనంద వృద్ధాశ్రమంలో చేరడం జరిగింది.దీని గురించి విరివిగా ప్రసార మాధ్యమాల్లో ప్రసారం చేయగా వారి కుటుంబీకులు వలసపల్లి జమ్మలమడుగు శ్రీనివాసులు మరియు వారి కుటుంబ సభ్యులు మన సంస్థను సందర్శించి అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవిఎస్ బాబు మరియు జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణిల సమక్షంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంపీ ఆనందన్ ఆదేశాల మేరకు వారి కుటుంబీకులకు అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా జమ్మలమడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ మా అత్తకి సరైన మతిస్థిమితం లేనందున ఇలా వచ్చేసిందని మేమందరం ఆమెకు తోడునీడగా ఉన్నామని,మాది పెద్ద కుటుంబమని ఇంతవరకు మా అత్తని అక్కున చేర్చుకొని చేరదీసిన ఆనంద వృద్ధాశ్రమానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




## సంభేపల్లె గుహేశ్వరి పసుపతినాథ ఆలయంలో భక్తుల సందడి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంభేపల్లె గ్రామంలోని గుహేశ్వరి పసుపతి నాథ ఆలయంసోమవారం భక్తులతో సందడి నెలకొంది. ఆలయంలో అభిషేకాలు, నిర్వహించారు.ఈ సందర్భంగా, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్నమాచార్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నమయ్య సంకీర్తన కార్యక్రమం భక్తులను ఎంతో అలరించింది. హరిదాసు కుటుంబేసుతోపాటు,శ్రీ ఆనంద్ రెడ్డి గాత్రంలో సంకీర్తనలు భక్తులను అలరించాయి . తబలా . సుబ్ర హ్మణ్యం, హార్మోనియంఉషాంజలిచక్కటిసంగీతంఅందించారు. కార్యక్రమంలో గ్రామస్థుల తో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

